
# దొడ్డమనసు




ఇంగ్లాండ్‌లో ప్రసిద్ధ రాయల్ ఎకాడమి చిత్రాలంకరణ సమితి సమావేశం జరుగుతోంది. ఎకాడమి హాలుని సుందరంగా సుసజ్జితంగా చేయడానికి దేశదేశాలనించి ఎందరో కళాకారులు శ్రేష్ఠమైన చిత్రాలను పంపించారు. హాలులో ఎన్ని చిత్రాలు అలంకరించడానికి వీలో అన్ని చిత్రాలు అలంకరించారు. ఒక కొత్త చిత్ర కారుడి సుందరమైన చిత్రం అలంకరించడానికి చోటులేక మిగిలిపోయింది. ఆ సంస్థ సభ్యులొకరు "యువకళాకారుడి చిత్రం సుందరంగా వుంది కానీ అలంకరించడానికి చోటెక్కడ?" అన్నారు. ఆనాటి విఖ్యాత చిత్రకారుడు టర్నర్ ఉన్నారక్కడే. "మాన్య సదస్సులకి చిత్రం నచ్చితే అలంకరించడానికి చోటుకి కొరతలేదు" అన్నారు.

"చోటు లేందే ఎక్కడ అలంకరిస్తారు" అని ప్రశ్నించారు సభ్యులు.

"చోటే చోటు అంటూ ఆ చిత్రంకన్నా సుందరమైన తన చిత్రాన్ని తొలగించి ఆయువ చిత్రకారుడి చిత్రంలో అలంకరించారు టర్నరు. ఈ సంఘటన టర్నరు హృదయ వైశాల్యాన్ని. కళాభినివేశాన్ని, యువ కళాకారుల్ని ప్రోత్సహించే ఉత్తమదీక్షని చెబుతుంది. సమకాలీన సమాజంలో కళారంగంలో కొత్తగా అడుగు పెట్టేవాళ్ళని ప్రతిభాశాలుల్ని ఉక్కుపాదాలతో అదిమిపెట్టి. తమ కీర్తి ప్రతిష్ఠలకోసం, అర్జనకోసం పాకులాడే స్వార్థపరులైన కళాకారులకి కనువిప్పునిస్తుంది టర్నరు దొడ్డహృదయం.

❋

# పాఠకుల కోసం ప్రత్యేక శీర్షికలు

**ప్రియదత్త** సకుటుంబ సచిత్ర వారపత్రికలో, పాఠకులు కూడా పాల్గొనడానికి అవకాశం కల్పించే కొన్ని ప్రత్యేకమైన శీర్షికలను ప్రచురిస్తున్నాము. ఈ క్రింద పేర్కొన్న శీర్షికలలో దేనిని గురించైనా పాఠకులు తమ అనుభవాలను అరఠావు పేజికి మించకుండా వ్రాసి పంపవచ్చును. మాకు అందిన రచనలలో ప్రచురణ యోగ్యంగా వున్నవాటిని స్వీకరించి పంపినవారి ఫోటో చిరునామాలతో ప్రచురిస్తాము. ప్రచురించిన ప్రతి రచనకు పారితోషికం అందజేస్తాము.

## శీర్షికలు :

1. మరపురాని సంఘటన.
2. మోసపోయిన సందర్భం.
3. కథకాని కథ. (మీ అనుభవంలోని విచిత్రమైన వింత సంఘటన).
4. టెలివిజన్‌లో మీరు చూస్తున్న సీరియల్స్‌పై మీ అభిప్రాయాలు.
5. మీ ప్రాంతంలో ఏం జరుగుతోంది / జరగడంలేదు.
6. నేను చూసిన మొదటి సినిమా.
7. నాకు నచ్చిన ఉద్యోగం / వృత్తి / వ్యాపారం.
8. మావారితో / ఆవిడతో తొలి పరిచయం.
9. మా ఇంట్లో "చిచ్చర పిడుగు" మీ ఇంట్లో పిల్లలతో జరిగిన మరువలేని అద్భుతమైన అనుభవం.

మీ రచనలను – సంపాదకుడు, ప్రియదత్త సచిత్ర వారపత్రిక, పోస్ట్ బాగ్ నెం. 399, మైలాపూర్, చెన్నై – 600 004. చిరునామాకు పంపగోరుతున్నాము.

– సం.